
# ఆఖరి మజిలీ

**భాగవతుల రామారావు**




**మా** అబ్బాయి పెళ్ళి అయ్యాక మొదటిసారి, మా పెద్ద వియ్యంకుడి ఇంటికి వెళ్ళాను. పెద్ద వియ్యంకుడంటే మా వియ్యంకుడి పెద్దన్నగారు. అదే మొదటిసారి వారి ఇంటికి వెళ్ళానేమో ఆయన చాలా మర్యాద చేశాడు. ఢిల్లీలో సెంట్రల్ గవర్నమెంటులో ఆయన జాయింట్ డైరెక్టర్ ర్యాంకులో వుండి, అనారోగ్య కారణంగా రెండేళ్ళు ముందుగా వి.ఆర్ తీసుకున్నాడు. వైజాగ్ బీచ్‌రోడ్డులో విశాలంగా బంగళాలాంటి ఇల్లు కట్టించుకున్నాడు. నా కంటె ఎనిమిదేళ్ళు చిన్న.

రాత్రి భోజనాలయ్యాక డాబా మీద కూచుని కబుర్లు చెప్పుకుంటున్నాం. సముద్రపు గాలి చల్లగా తగుల్తోంది. అంత ఎత్తు నుంచి రాత్రి పూట విశాఖ బీచ్ రోడ్డు, ఎడతెరిపి లేకుండా అదేపనిగా ఎగిరి పడుతున్న అలలతో సముద్రం చూడ్డానికి చాలా ఆహ్లాదంగా వుంది.

మాటల్లో, "దేవుడి దయవల్ల జీవితం సాఫీగా సాగిపోతోంది. ఇప్పుడు ఆరోగ్యం కూడా కుదుటపడింది. ఇంతవరకూ జీవితంలో ఏ లోటూ లేదు. రిటైర్మెంటు తీసుకున్నాక ఇల్లు కట్టేను - దగ్గిర దగ్గిర కోటి రూపాయలు ఖర్చయింది. ఇప్పుడు ఉంటున్నది మేం ఇద్దరమే అయినా ఉత్తరోత్రా కొడుకూ, కోడలూ, మనవలూ అందరికీ సదుపాయంగా ఉండేటట్టు పెద్ద ఇల్లు కట్టించాను. ప్రస్తుతం కొడుకూ, కోడలూ స్టేట్సులో రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఈ మధ్యనే ఇల్లు కూడా కొన్నారట-

ఎంతయినా వాడు నా కొడుకు! ఎప్పటికయినా తిరిగి వచ్చేస్తాడు. అందరికీ అదృష్టం కలిసి రాదు - " అలా అని నావైపు చూసేరు. ఆయన మాటల్లోని 'వ్యంగ్యానికి' నేను ఎలా రియాక్టు అయ్యానా అని. నా మొహంలో నేను ఏ విధంగానూ చిన్నబుచ్చుకున్న ఛాయలు కనిపించలేదు. పైపెచ్చు నా పెదవులు మీద మందహాసం చూసి తెల్లబోయాడు!

"బావగారూ! మాటల ధోరణిలో ఏదో వాగేశాను, క్షమించండి. కానీ నేనన్నదానికి మీ మొహంలో మందహాసం చూస్తే నాకేదో 'వార్నింగ్ సిగ్నల్' కన్పిస్తున్నది. 'పిచ్చివాడా! అంతలా మురిసిపోకు - ముందుంది ముసళ్ళ పండుగ' అన్నట్టు, మీ దరహాసం వెనుక మర్మం ఏమిటో చెప్పేదాకా నా మనస్సు

పీకుతూనే ఉంటుంది. అంచేత ప్లీజ్! ఎందుకు నవ్వుకున్నారో చెప్పరూ?" అని ఒకటే బల వంతం చేశాడు.

ఇక తప్పేది లేదని "సరే, మీరు అంతగా ప్రెస్ చేస్తుంటే చెప్పక తప్పదు. నా చిరునవ్వు పరిహాసం మాత్రం కాదు. దాని వెనుక నా మూడు పాతికల జీవితానుభవం వుంది." అని చెప్పసాగాడు.

❋ ❋ ❋

నేను రైల్వేలో పనిచేసే వాణ్ణి. నా సర్వీసు పీరియడంతా - ఎపాయింట్‌మెంట్ నుంచి రిటైర్‌మెంటు దాకా - బెంగాల్‌లోనే గడిచింది. నేను కొలీగ్స్‌తో కలిసికట్టుగానే తిరుగాడేవాడ్ని కాని నాకు స్నేహితులు కొద్దిమందే ఉండేవారు. కారణం - నాకు అప్పట్లో బెంగాలీ రాకపోవడమే. అలా నాకు అతి సన్నిహితులయిన ముగ్గురు స్నేహితుల జీవిత విశేషాలు చెబుతాను. ఆ ముగ్గుర్లో ఒకడు బెంగాలీ, రెండో వాడు సర్దార్జీ - సిక్కు. మూడోవాడు ఆంగ్లో ఇండియన్.

ముందు బెంగాలీ ఫ్రెండు కథ చెబుతాను. అతని పేరు శాంతి కుమార్ చక్రవర్తి. ఆఫీసులో అందరూ అతణ్ణి 'శాంతిదా' అని పిలిచే వాళ్ళు. నేను మాత్రం అతడ్ని "శాంతి బాబు" అనేవాణ్ణి.

శాంతిబాబు చాలా షోకిలా మనిషి. డబ్బు మంచి నీళ్ళలా ఖర్చు పెట్టేవాడు. కుటుంబం చిన్నది. తనూ, పెళ్లాం, కొడుకూ. స్వతహాగా మంచి డబ్బున్న కుటుంబం. శాంతిబాబు సంస్కృతంలో మంచి స్కాలర్. పిల్లలకి ఊరికినే ఇంగ్లీషు, సంస్కృతం ట్యూషన్లు చెప్పేవాడు. మా రెండో అమ్మాయికి బి.ఏ లో సంస్కృతంలో 85% మార్కులు రావడం అతని చలవే. ఎవరు కష్టంలో వున్నా ఆర్థిక సహాయం చేసేవాడు.

ఒక్క కొడుకూ ఎలక్ట్రికల్ గ్రాడ్యుయేట్ అయ్యాక, యు.పి.ఎస్.సి పరీక్షలకి కట్టించాడు. కుర్రవాడు తెలివైన వాడేమో అన్ని పరీక్షలూ పాసయి రైల్వేలో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పోస్టయాడు. ఆ రోజున శాంతి బాబు ఆఫీసు స్టాఫ్ అందరికీ పెద్ద పార్టీ చేశాడు. శాంతి బాబు ఆనందానికి అవధుల్లేవు. కొడుకు ఆఫీసర్‌గా గజెటెడ్ కేడర్‌లో కెరీర్ ప్రారంభించాడంటే ఏ తండ్రికైనా అంతకంటే ఆనందం ఏముంటుంది?

శాంతిబాబు ఇంకో రెండేళ్ళకి రిటైరవతాడనగా కొడుకు సీనియర్ స్కేల్‌కి ప్రమోట్ అయి, డి.ఇ.ఇ (డిస్ట్రిక్ట్ ఎలక్ట్రికల్ ఇంజినీయర్- ఆ రోజుల్లో రైల్వే డివిజన్స్‌ని డిస్ట్రిక్ట్సు అనేవారు) అయేడు. అన్నట్లు నేనూ నా మీది సీనియర్ ఇన్స్పెక్టర్ రిటైర్ కావడంతో అతని జాగాలో ప్రమోట్ అయ్యాను.


శాంతిబాబు ఇంకా ఆరునెలల్లో రిటైరవడానికి టైముండగా, రిటైరయ్యాక రైల్వే కాలనీలో సెటిల్ అవడం వీలుకాదు గనుక, మా రైల్వే టౌన్‌షిప్‌కి దగ్గర్లోనే కొత్తగా తయారవుతున్న సివిల్ టౌన్లో మూడు లక్షలకి ఫ్లాట్ కొన్నాడు. కొడుక్కి డి.ఇ.ఇ.గా ప్రమోషనయింతర్వాత పెళ్ళి కూడా చేసేశాడు. కోడలు తండ్రి అప్పటి ఇ.ఐ. రైల్వే చీఫ్ పెర్సనల్ ఆఫీసర్ (సి.పీ.ఓ). కొడుకుది ఆలిండియా సర్వీసు కాబట్టి ప్రతి రెండు మూడేళ్ళకి వేర్వేరు రైల్వే జోన్సుకి ట్రాన్స్ఫర్ ఔతుండేది. అంచేత ఉద్యోగం అయిన్నాటి నుంచీ పాపం శాంతి బాబుకి కొడుకుతో కలిసివుండే అవకాశమే లేకపోయింది. ఎప్పుడో వారం, పది రోజులు శలవుమీద వచ్చి వెళ్ళిపోయేవాడు. ఇక శాంతి బాబు రెండు నెలల్లో రిటైరవబోతున్నాడు. అప్పుడు కొడుకు రైట్స్ (R.I.T.E.S) కి డెప్యుటేషన్ మీద వెళ్ళిపోయాడు. రైట్సు రైల్వే మంత్రాలయం ఆధ్వర్యంలో ఏర్పడ్డ కన్‌స్ట్రక్షన్ కంపెనీ - విదేశాల్లో, ముఖ్యంగా అరబ్ దేశాల్లో వివిధ రైల్వే నిర్మాణ కాంట్రాక్టుల్ని చేపట్టింది. రైట్స్‌లో Out of turn ప్రమోషన్లూ, ఎక్కువ జీతాలూ దొరుకుతాయి. సితల్‌ని మొదట జాంబియాలో చీఫ్ ప్రోజెక్టు మేనేజర్‌గా వేశారు.

ఒకరోజు వాళ్ల ఇంటికి వెళ్ళినప్పుడు శాంతిబాబు పూర్వంలా హుషారుగా లేకపోవడం చూసి నేనే అడిగాను "శాంతిబాబూ! మీరు పూర్వంలా హుషారుగా లేరు. ఏదో పోగొట్టుకున్నవాడిలా దిగాలుగా కనిపిస్తున్నారు? ఏమిటి కారణం? జీవితంలో అన్నీ సాధించిన వారు మీరు. లోటూ, అభావం, అశాంతీ లేకుండా బతికినవారు మీరు. కొడుకు వృద్ధిలోకి వచ్చి, విదేశాల్లో రెండు చేతులా సంపాదిస్తున్నాడు. మీకు డబ్బుకి లోటు లేదు. ఇంకే ఇతర బాదరబందీ లేదు. సొంత ఇంట్లో హాయిగా కృష్ణా రామా అనుకుంటూ ఏ చీకూ చింతా లేకుండా బతుగుతున్నారు. నిజంగా మీ జీవితం వడ్డించిన విస్తరి."

నా మాటలు పూర్తి కాకుండా శాంతిబాబు అడ్డుకున్నాడు "చాలు! ఇంకెప్పుడూ నా జీవితం ఓ వడ్డించిన విస్తరి అనవద్దు. విస్తరి గతి ఆఖరికి పెరట్లోని పెంటకుప్పే! జీవితంలో నేను ఏమిటి సాధించాను? ఉన్న ఒక్కగానొక్క కొడుకుని దగ్గరే ఉంచుకోకుండా, అత్యాశకు పోయి, పెద్ద పదవుల వ్యామోహంలో పడి చేజేతులా దూరం చేసుకున్నాను. పిల్లలెందుకయ్యా, వృద్ధాప్యంలో ఇలా బితుకు బితుకుమంటూ అనాథుల్లా బతగడానికా? డబ్బంటారా? దేనికయ్యా డబ్బు - చచ్చేక నన్ను తగలబెట్టడానికా? డబ్బు విలువకీ ఓ పరిమితి ఉంది. మనశ్శాంతికి మించిన ఆస్తి మరోటి లేదు. ఆ ఆస్తే నాకు లేదు" అని కంట తడి పెట్టుకున్నాడు.

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం - 35

మేము నిర్వహిస్తున్న వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన (15-09-2004 సంచిక) వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేయడమైనది.



**'చేతిలో హలం, చూపుల్లో హాలాహలం**
**రైతన్నల దైన్యస్థితికి హరికృష్ణలో కలకలం"**

పంపినవారు
**సువర్చలారామం, హైదరాబాద్**

వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము.

- ఎడిటర్

ఆ తర్వాత మరో ఆర్నెల్లకి అతని భార్య ఒక రోజు జ్వరం వచ్చి, చనిపోయింది. దిన వారాల వేళకి కొడుకు వచ్చేడు. అన్నీ అయ్యాక తనతో వచ్చెయ్యమంటే శాంతిబాబు వెళ్ళలేదు. రానన్నందుకు తండ్రి మీదే నిష్ఠూరం వేసి, కొడుకు వచ్చిన దారినే వెళ్ళిపోయేడు.

పెళ్ళాం చచ్చిపోయాక శాంతిబాబు మానసికంగా మరీ దిగజారిపోయేడు.

ఒకరోజున నన్ను దగ్గిర కూర్చోబెట్టుకుని "రావ్! మనది ఏ జన్మ అనుబంధమో నాకు తెలియదు. భగవంతుడు మన ఇద్దర్నీ ఒక చోట చేర్చాడు. నీతో ఓ విషయం ముందే చెప్ప దల్చుకున్నాను. ఇది కాగితం మీద కూడా నా అంతిమ ఇచ్ఛగా రాసి ఉంచుతాను. రేపు నాకేదన్నా అయితే నా కొడుక్కి కబురు అందచెయ్యి, కానీ నా చితికి నిప్పు నువ్వే పెట్టాలి. అన్ని శ్రాద్ధ కర్మలూ నువ్వే చెయ్యాలి. అన్ని ఖర్చులూ నా డబ్బుతోనే తప్ప, అబ్బాయి డబ్బుతో చెయ్యొద్దు" అన్నాడు. అతడి 'అంతిమ ఇచ్ఛ'ను నేను కాదనలేకపోయాను.

నేను ఇంకా రెండు నెలలకి రిటైరవతా ననగా మా అబ్బాయికి రైల్వేలో "స్కౌట్ కోటా"లో ఉద్యోగం ఆఫర్ వచ్చింది. రైల్వేలో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్కౌట్ ఎవార్డు' దొరికినవారికి ఉద్యోగం ఇస్తారు. నేను సందిగ్ధంలో పడ్డాను. మా వాడు కామర్స్ గ్రాడ్యుయేట్. పైగా జర్నలిజంలో పి.జి చేశాడు. పెద్ద ఉద్యోగానికి అర్హతలున్న అబ్బాయిని క్లాస్ త్రీ పోస్ట్‌లో జాయిన్ చేయించడానికి నా మనస్సొప్పలేదు. వాడి ఉజ్వల భవిష్యత్తుని తుంచివేస్తున్నానా అనిపించింది. అప్పుడు శాంతిబాబే నన్ను మందలించాడు. "చేతికి వస్తున్న ఉద్యోగాన్ని కాదనకు. క్వాలిఫికేషన్స్ ఉన్నంత మాత్రాన రేపు అబ్బాయికి పెద్ద ఉద్యోగం దొరుకుతుందన్న గ్యారంటీ ఏమిటి? ఎం.ఏ చదివినా వాళ్ళు క్లాస్ ఫోర్ ఉద్యోగాలకి పోటీలు పడుతున్నారు. అలాంటిది మీవాడికి వెదుక్కుంటూ ఉద్యోగం వస్తే వెనుకాడ్డం తెలివి తక్కువ. A bird in hand is worth than two in bush. రేపు మీవాడి అదృష్టం బాగుంటే ఉత్తరోత్రా ఆఫీసర్ రేంక్‌కి ఎదుగుతాడేమో ఎవరు చెప్పగలరు? ఇంకో మాట - కొడుకు ఆఫీసర్ కావాలని ఉబలాట పడుతున్నావ్ కానీ ఆఫీసరు కొడుకు నీక్కాకుండా పోతాడన్న 'రిస్కు ఫేక్టర్ని' మరిచిపోకు. నీ కొడుకు చిన్న ఉద్యోగమే చెయ్యనీ - నీతోనే కలిసి ఉంటాడు, అది ముఖ్యం" అన్నాడు.

ఒకరోజు సాయంత్రం టీ తాగుతుంటే శాంతిబాబుకి తీవ్రమైన గుండెపోటు వచ్చింది. అపస్మారక స్థితిలో అతణ్ణి ఆసుపత్రికి తీసుకెళ్తే డాక్టర్లు 'brought dead' అని డాక్టర్లు డిక్లేర్ చేశారు. మంచం పట్టకుండా, ఎవరిచేతా చేయించుకోకుండా క్షణాల మీద 'వెళ్ళి' పోయాడు శాంతిబాబు.

నేనే అతని అంతిమక్రియలు చేశాను. అతని కొడుకు దినవారాలకి ముందేవచ్చినా, తండ్రి ఆఖరి ఇచ్ఛ చెప్పడంతో అతను అడ్డు చెప్పలేదు. తండ్రి దగ్గర మిగిలిన నగదు డబ్బూ, బ్యాంకు అకౌంటు అతనికి అప్పజెప్పేను. అన్నీ అయిపోయాక వచ్చిన దారినే తిరిగి వెళ్ళిపోయేడు. మాతృదేశానికి, కన్నతండ్రికి ఆఖరి 'గుడ్‌బై' కొట్టేసి.

అందరూ ఎంతో అదృష్టవంతుడు అనుకున్న శాంతిబాబు అదృష్టం ఇదీ.

ఇప్పుడు నా రెండో ఫ్రెండు సర్దార్ ఉజాగర్ సింగ్ విర్దీ కథ చెబుతాను.

ఉజాగర్ మా ఆఫీసులో ఎస్టేట్ సూపర్‌వైజరుగా ఉండేవాడు. అందరి పంజాబీ (సిక్కులు)ల్లాగే ఉజాగర్ లైఫ్‌స్టైల్ చాలా హైస్టాండర్డులో మెంటైన్ చేసేవాడు. చాలా కలుపుగోలు మనిషి. ఎప్పుడూ హుషారుగా, హాస్యాలాడుతుంటాడు. అతనికి ఒక కొడుకూ, ఒక కూతురూ ఇద్దర్నీ కాన్వెంట్లో చదివించాడు. అమ్మాయి హైయ్యర్ సెకండరీ పాసయ్యాక, చండీఘర్ మెడిసిన్ చదవడానికి వెళ్ళి అక్కడ ఓ ముస్లీమ్ అబ్బాయి ప్రేమలో పడి ఎంచక్కా అతణ్ణి పెళ్ళి చేసేసుకుంది. తర్వాత తాపీగా తల్లిదండ్రులకి తెలిపింది. ఉజాగర్ ఉగ్రుడై పోయి కూతురితో సంబంధం తెంచుకున్నాడు. కొడుకు చాలా బ్రిలియంట్ స్టూడెంటు. గ్రాడ్యుయేషన్ అయ్యాక రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్పు మీద హయ్యర్ స్టడీస్‌కి అమెరికా వెళ్ళాడు. కూతురు చేసిందానికి కుమిలి పోతున్న ఉజాగర్లో మళ్ళీ పూర్వపు హుషారు వచ్చింది. కొడుకు అమెరికా ప్రయాణ ముందు రాత్రి మా ఆఫీసు వాళ్ళందరికీ డిన్నర్ చేశాడు.

కొడుక్కి తర్వాత అమెరికాలోనే జాబ్ దొరకడంతో అక్కడే సెటిల్ అయిపోయేడు. ఉజాగర్ దంపతులు కొడుకు దగ్గరికి రెండు మార్లు అమెరికా వెళ్ళి వచ్చారు. అదృష్టం అంటే ఉజాగర్దే అని అందరం ఉజాగర్ని పొగిడేవాళ్ళం. పటియాలా రాజ వంశానికి చెందిన అమ్మాయితో కొడుకు పెళ్ళి సంబంధం ఖాయం చేసుకుందుకు ఉజాగర్ పటియాలా వెళ్ళడానికి సిద్ధమవుతుండగా అప్పుడు పేలింది బాంబు - ఉజాగర్ కొడుకు తనతో పనిచేస్తున్న ఓ అమెరికన్ అమ్మాయిని పెళ్ళి చేసేసుకున్నాడు! ఉజాగర్ కుప్పకూలి పోయాడు. ఆ తర్వాత రిటైరయ్యేదాక ఉజాగర్ ముఖంలో నవ్వు నేను చూడలేదు. రిటైరయ్యాక ఇక్కడే సివిల్‌టౌన్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని పెళ్ళాంతో ఉంటున్నాడు. పంజాబ్ వెళ్ళలేదు.

తిన్నదెబ్బలు చాలనట్టు, ఓ రోజున


చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

అక్టోబర్ 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక



ఉజాగర్ డాబా దిగుతూ మెట్ల మీంచి జారిపడదంతో శరీరం ఎడం పక్క అంతా పెరలిటికల్ స్ట్రోక్ వచ్చి, చప్పబడిపోయింది. మూతి కూడా ఓ పక్కకి లాగేసి, సరగ్గా మాట కూడా రావడం లేదు. అన్నీ మంచం మీదే. పెళ్లాం పాపం ముసిలికాలంలో అలా మంచాన పడిన భర్తతో నానా అగచాట్లూ పడుతున్నది. ఉజాగర్‌ని చూడ్డానికి వెళ్తే, నన్ను చూడగానే కంటతడి పెట్టేవాడు. కదల్లేక మెదల్లేక, నోట మాటలేక, అన్నీ మంచం మీదే చేస్తూ దేనికయ్యా బతగడం? భగవంతుడు నన్నెందుకు తీసుకపోవడం లేదు? ఇదే అతని బాధ. నిత్యం చావు కోరుతూ మరో ఆర్నెల్లు బాధపడ్డాక ఓ శుభోదయాన ఉజాగర్ కళ్ళు మూసాడు. ఉజాగర్ పోయాక పెళ్లాం బ్యాంకులో డబ్బంతా స్థానిక గుర్ద్వారాకి డొనేట్ చేసేసి, గుర్ద్వారాలోనే తలుదాచుకుంటోంది. ఏదో పెన్షన్‌తో శేష జీవితాన్ని అక్కడే గడుపుతోంది. ఇదీ ఉజాగర్ విషాదాంత గాథ.

ఇప్పుడు మూడో ఫ్రెండు జాన్ అబ్రహాం కథ చెబుతాను. ఇతను ఆంగ్లో ఇండియన్. అప్పట్లో, అధికాంశం ఆంగ్లో ఇండియన్లు ఆస్ట్రేలియా మైగ్రేట్ అయిపోయినా, ఇంకా చాలామంది ఆంగ్లోలు రైల్వేలో పనిచేస్తూండే వారం. జాన్ కేటరింగ్ డిపార్టుమెంట్లో ఇన్స్పెక్టర్‌గా ఉండేవాడు. మనిషి ఎంత మంచివాడో అంత తాగుబోతు. డబ్బు మంచి నీళ్ళలా ఖర్చు పెట్టేవాడు. కేటరింగ్లో పై రాబడి ఉండేది. అదికాక, తెలివైన బుర్రేమో, పెళ్ళాం పేర సప్లయ్ కాంట్రాక్టు సంపాదించి, డబ్బు బాగా గడించేడు. అయితే ఆదాయంకి మించి ఆస్తులున్నాయన్న ఛార్జిమీద విజిలెన్సు ఎంక్వయిరీ జరగబోతున్నదని ముందుగానే తెలుసుకున్న జాన్, రాత్రికి రాత్రే పెళ్లాం పిల్లల్తో పరారయ్యాడు. ఆర్నెల్ల తర్వాత నాకు ఆస్ట్రేలియా నుంచి ఉత్తరం రాశాడు. అక్కడ హాయిగా ఉన్నాట్ట. ఇద్దరూ ఉద్యోగాలు సంపాదించారట. మా ఇద్దరి మధ్యా చాలా కాలం ఉత్తరాల రాకపోకలు జరుగుతుండేవి. ఆర్నెల్ల క్రిందట వచ్చిన ఉత్తరం అంతా తారుమారు చేసింది - కారు ఏక్సిడెంట్లో జాన్ పెళ్లాం చచ్చిపోయింది. జాన్ బతికేడు కాని ఒక కాలు ఏంప్యూట్ చెయ్యవలసి వచ్చిందట. ఆ తర్వాత ఏణ్ణెల్లకి కుంటి తండ్రిని 'డిసేబుల్డ్ పీపుల్స్ హోమ్'లో ఎడ్మిట్ చేసి కొడుకూ కోడలు చక్కా కెనడా వెళ్ళిపోయారట. కోడలు కెనేడియన్. "భగవంతుడు నాకు అన్నీ ఇచ్చి, ఆఖరి దశలో ఎందుకిలా చేసేడు? యాక్సిడెంటులో నన్నూ చంపేసి ఉంటే, ఈ వయస్సులో ఈ దుర్భర జీవితం తప్పేది కదా? నిత్యం చావుకి ఎదురుచూస్తూ ఇంకా ఎన్నాళ్లిలా బతకాలో!" - ఇదే ప్రతి ఉత్తరంలోనూ అతడి ఆక్రందన.

ఇదీ - ఎంతో భోగవిలాసిగా బతికిన జాన్ చరమ జీవితం....

ఇది నిజం

## కంచే చేను మేస్తే!

ఆగ్రాకు చెందిన ఇద్దరు పోలీసులు, 21 సం॥ వివాహిత యువతిని ఎత్తుకుపోయి ఢిల్లీలో 20 వేలకు అమ్మేశారట. ఆమె భర్త తన భార్యను తనకు తెచ్చి ఇవ్వమని అడిగితే 30 వేలు ఇస్తే తెచ్చి ఇస్తామని చెప్పారట! రిజర్వుపోలీసుల దుస్తులు ఇస్త్రీ చేస్తూ జీవనం సాగించే సంజు భార్య దయావతిని జైవీర్‌సింగ్, ప్రేమ్‌పాల్ సింగ్‌లు ఎత్తుకుపోయి ఈ ఘనకార్యానికి పడిగట్టేరు.

'ఔరా! కంచే చేను మేస్తుంటే' మరి దిక్కెవరు? - గాయత్రి

ఈ ముగ్గురి కథా విన్నాక మీకేమనిపిస్తున్నది? మనిషి గొప్ప ఇంట్లో పుట్టొచ్చు. సకల సుఖాల్తో పెరగొచ్చు. పెద్ద పెద్ద ఉద్యోగాలు / వ్యాపారాలు చేసి కోట్లు గడించవచ్చు. కీర్తి ప్రతిష్ఠలూ ఆర్జించవచ్చు. మనం లెఖ్ఖలోకి తీసుకోవలసినవి ఇవేవీ కాదు. మన చరమదశ ఎలా గడించిదన్నది ముఖ్యం. ఎంత బాగా బతికినా చరమాంకంలో "భగవంతుడా నన్నెప్పుడు తీసుకుపోతావ్?! అని ఆక్రోశిస్తూ బతకడం కంటె నరకం వేరేలేదు. ఆఖరి మజిలీకి అల్లంత దూరాన వున్న మనం ఇద్దరం ఎంత గొప్పగా బతుకుతున్నామో అదే నెమరు వేసుకుంటూ మురిసిపోతున్నాం. ఈ విషయం గుర్తొచ్చి నవ్వుకున్నాను.

నన్ను నేను ఆ ఆఖరి మజిలీకి మెంటల్‌గా ప్రిపేర్ చేసుకుంటూ నిత్యం నేను భగవంతుణ్ణి కోరేది ఏమిటంటే "దీర్ఘవ్యాధితో మంచాన పడేయక నిముషాల మీద తీసుకుపో" అని. దేవుడు నా ప్రార్థన విన్నాడు కాబోలు - నాకు ఈ మధ్యనే ఒక మైల్డ్ హార్ట్ ఎటాక్ వచ్చింది!

ఎంత గొప్పగా బతికాం అన్నది కాదు, ఎలా వెళ్ళిపోయాం అన్నది ముఖ్యం. ఆ ఆఖరి మజిలీయే అసలు జీవితం. ❋

(కళను కళాత్మకంగా కమర్షియలైజ్ చేసి, కోట్లు గడించి, సక్సెస్ స్టోరీకి ప్రతీకగా 94 ఏళ్ళ నిండు వయసులో, భార్యను ముందే పోగొట్టుకుని, గత ఏడేళ్ళుగా పక్షవాతంతో మంచాన పడి, ఈ మధ్యనే కళ్ళు మూసిన శ్రీ బి. నాగిరెడ్డిగారి మరణం ఈ కథకి స్ఫూర్తి.)

## హీరో కన్నా నేనే బెస్టు!

'అసంభవ్' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్న ప్రియాంక అందరి చేతా శెభాష్ అనిపించుకుంటుంటే, ఓ కుర్రహీరో మాత్రం పాపం ముఖం మాడ్చుకుని వెళ్ళిపోయాడట. ఫైట్స్‌లో ప్రియాంక రెచ్చిపోయి నటిస్తే, హీరో మాత్రం 'నా వల్ల కాదు బాబోయ్! డూప్‌ని పెట్టమన్నాడట'! దాంతో అందరూ హీరోగారి వైపు అదోలా చూశారట! ఇలా ఉంటే ఈ మధ్య ప్రియాంక హరీ ఝువేజా కొడుకు హర్షమ్‌తో చెట్టాపట్టాలేసుకు తిరుగుతోంది. 'ముజ్‌సే షాదీ కరోగే' సినిమాని అతనితో కలిసి ముచ్చటగా మూడుసార్లు చూసిందట! సంగతేంటో అడిగి చూద్దాం!

